
జిల్లా కేంద్రంలో బీసీ నాయకుల బైక్ ర్యాలీ..


మాచారెడ్డిలో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు


భిక్కనూరులో పైలాన్ వద్ద నిరసన తెలుపుతున్న అఖిల పక్షం నేతలు


పద్మాజివాడీ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న బీసీ సంఘాల నాయకులు


పిట్లం మండల కేంద్రంలో బంద్ లో పాల్గొన్న బీసీ సంఘం నాయకులు


మహమ్మద్‌నగర్‌లో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


దోమకొండలో ..


ఎల్లారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


గాంధారిలో ధర్నా చేస్తున్న బీసీ జేఏసీ నాయకులు


నాగిరెడ్డిపేటలో రాస్తారోకో చేస్తున్న అఖిలపక్షం నాయకులు

బీసీ బంద్ విజయవంతం


ఎల్లారెడ్డిలో దుకాణాలను మూసి వేయిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

సాక్షి, నెట్‌వర్క్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ కులాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రాష్ట్ర బంద్ జిల్లాలో, జిల్లా కేంద్రంలో విజయవంతమైంది. బస్సులు బస్టాండ్‌కే పరిమితం అయ్యాయి. దీంతో ప్రాంగణాలు వెలవెలబోయాయి. ఈ బంద్‌లో బీసీ కుల సంఘాల జేఏసీ నాయకులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం, సీపీఐ పార్టీలతో పాటు, ప్రజా, విద్యార్థి, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

- డిపోలకు పరిమితమైన బస్సులు
- బంద్‌లో పాల్గొన్న వ్యాపార, వాణిజ్య, విద్యా సంస్థలు
- నిర్మానుష్యంగా మారిన రోడ్లు



లింగంపేట బాలుర ఉన్నత పాఠశాలను బంద్ చేయిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


బిచ్కుందలో కాంగ్రెస్ బైక్ ర్యాలీ


బోర్లంలోని గాంధీచౌక్‌లో ధర్నా


ఉప్పల్‌వాయిలో బంద్‌ను పాటిస్తున్న బీసీ నాయకులు


బీబీపేటలో బీసీ నాయకుల మానవహారం ..


ప్రయాణికులు లేక నిర్మానుష్యంగా కామారెడ్డి బస్టాండ్ ప్రాంగణం


తాడ్వాయిలో నిరసన తెలుపుతున్న బీసీ నాయకులు


పెద్దకొడప్‌గల్ గాంధీ చౌరస్తాలో ధర్నా చేస్తున్న అఖిలపక్షం నేతలు


రాజంపేట మండల కేంద్రంలో బంద్‌కు మద్దతు పలుకుతున్న అఖిల పక్ష నాయకులు


నిరసనలో పాల్గొన్న తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు


పాల్వంచ మండల కేంద్రంలో బైక్ ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

క్లుప్తంగా

రిజర్వేషన్లను అడ్డుకుంటున్నది బీఆర్ఎస్, బీజేపీలే



భిక్కనూరు: బీసీ రిజర్వేషన్లను బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అడ్డుకుంటున్నాయని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. శనివారం భిక్కనూరులో బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, నేతలు లింబాద్రి, మైపాల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి,మోహన్‌రెడ్డి, నీల అంజయ్య, గజ్జె సురేశ్, కల్లూరి సిద్దిరాములు, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పరిశుభ్రం



సాక్షి ఎఫెక్ట్..

పెద్దకొడప్‌గల్(జుక్కల్): సర్దార్ తండా ప్రాథమిక పాఠశాల భవనమా..? గోదామా..? అని శనివారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు.ఎంఈవో ప్రవీణ్‌కుమార్ శనివారం పాఠశాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం పాఠశాల మరో రూమ్‌లో పోసిన సోయా ధాన్యాన్ని ఖాళీ చేయించి పాఠశాల రూంను పూర్తిగా శుభ్రం చేయించారు.

వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండలకేంద్రంలోని వేంకటేశ్వర ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం చుట్టూ తిరుగుతూ పల్లకీ సేవ నిర్వహించారు.

హనుమాన్ ఆలయంలో యజ్ఞం



నిజాంసాగర్(జుక్కల్): మండల కేంద్రంలోని బంజపల్లి హనుమాన్ ఆలయంలో శనివారం గణపతి ఉపాసకులు సంజీవ్‌రావ్‌శర్మ ఆధ్వర్యంలో యజ్ఞ, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి అనుగ్రహంతో పిల్ల పాప సల్లంగా ఉండాలని, పంట దిగుబడులు ఆశజనకంగా ఉండాలని అభిషేకాలు, అర్చనలు, యజ్ఞ కార్యక్రమాలు చేయించారు. గ్రామపెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో గాయ్‌గోరస్ పూజలు



ఎల్లారెడ్డిరూరల్ : ఎల్లారెడ్డిలో దీపావళి పండుగలో భాగంగా మహిళలు గాయ్‌గోరస్ కార్యక్రమం నిర్వహించారు. గాయ్‌గోరస్ పండుగలో భాగంగా ఆవు, లేగదూడలకు ప్రత్యేకంగా పూజలు, వస్త్రధారణ చేశారు. కార్యక్రమంలో కంచర్ల వారి కుటుంబ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌కు సహకారం



బాన్సువాడ రూరల్: శాంతిభద్రతల పరిరక్షణ కోసం కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ వలంటీర్లకు సంపూర్ణ సహకారం అందిస్తానని బాన్సువాడ నూతన సీఐ తుల శ్రీధర్ అన్నారు. శనివారం సీఐని కమ్యూనిటీ మీడియేషన్ వలంటీర్లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గత రెండు నెలల వ్యవధిలో సుమారు 50కేసులను పరిష్కరించామని వలంటీర్లు తెలిపారు. బాన్సువాడలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ విజయవంతంగా కొనసాగుతోందన్నారు. ఈకార్యక్రమంలో వలంటీర్లు అయ్యాల సంతోష్, రామకృష్ణారెడ్డి, ఆహ్మద్ హుస్సేన్, నాగులగామ సాయిబాబ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూలో కార్మికుల చేరిక


సీఐటీయూలో చేరిన మున్సిపల్ కార్మికులు

కామారెడ్డి టౌన్: కామారెడ్డి మున్సిపల్‌లోని వాటర్ వర్క్స్ విభాగంలో పని చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు శనివారం సీఐటీయూ, మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్‌లో చేరారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజనర్సు కార్మికులకు కండువా కప్పి ఆహ్వానించారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాజు, కృష్ణ, అబ్బాస్, శ్రీనివాస్, ఇస్మాయిల్, నాగరాజు, మహేష్, అజయ్, శ్రీను, శంకర్, ధర్మ, సంజీవ్, భాస్కర్, నవీన్, కలీమ్, మహమూద్ తదితరులున్నారు.


బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

బీఆర్ఎస్ పార్టీలో..

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఒడ్డె శంకర్ తో పాటు పలువురు కార్యకర్తలు శనివారం మాజీ జెడ్పీచైర్మన్ దఫేదార్ రాజు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్‌అలీ, బీఆర్ఎస్ నాయకులు రామాగౌడ్, మహేందర్, మైత్రీ సాయాగౌడ్ తదితరులున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్కింగ్


సోమర్యాగడి తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్కింగ్ వేస్తున్న ఎంపీడీవో ప్రకాశ్


బాణాపూర్ తండాలో ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎంపీడీవో నరేశ్

ఎల్లారెడ్డిరూరల్/లింగంపేట : ఎల్లారెడ్డి మండలంలోని సోమర్యాగడితండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఎంపీడీవో ప్రకాశ్ శనివారం మార్కింగ్ వేశారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు తదితరులున్నారు.లింగంపేట మండలం బాణాపూర్ తండాలో శనివారం ఎంపీడీవో నరేశ్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై పనులు ప్రారంభించకపోవడంతో ఎంపీడీవో లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి ఫరీదాబేగం, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రైతుకు సన్మానం

కామారెడ్డి టౌన్: ప్రభుత్వ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో బీబీపేట మండలానికి చెందిన రైతు కుర్ల సిద్ధిరాములును ఘనంగా సన్మానించారు. సేంద్రియ వ్యవసాయం, వర్మి కంపోస్ట్ తయారు చేయడం, నూతన పద్ధతిలో వ్యవసాయం చేస్తూ జిల్లాలో ఆదర్శంగా నిలుస్తున్న రైతు సిద్ధిరాములు ఘనంగా సత్కరించారు.


రైతు సిద్ధిరాములును సన్మానించిన అధికారులు

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నిజాంసాగర్(జుక్కల్): స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ముగ్గురు పిల్లల నిషేధాన్ని ఎత్తివేస్తూ కేబినెట్ ఆమోదం తెలపడంపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు శనివారం మహమ్మద్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. మహమ్మద్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, జిల్లా ఎస్టీసెల్ ఉపాధ్యక్షుడు లోక్యానాయక్, కాంగ్రెస్ నాయకులు రమేష్‌యాదవ్, నాగభూషణంగౌడ్, కాలిక్, నర్సింలు, ఆకాష్, సాయాగౌడ్, హరిణ్, రఫీ, తదితరులున్నారు.

ఉత్సవాలకు రావాలని ఆహ్వానం



ఎల్లారెడ్డి: పట్టణంలో ఈనెల 24 నుంచి 28 వరకు రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించనున్నారు. ఈఉత్సవాలకు హాజరు కావాలని ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్ గౌడ సంఘం సభ్యులతో కలిసి టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, మంత్రులు పొన్నంప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లను కలిసి శనివారం ఆహ్వాన పత్రికను అందించారు. ఈకార్యక్రమానికి మంత్రులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ఈశ్వర్‌గౌడ్, నారాగౌడ్ తదితరులున్నారు.

మౌలిక సదుపాయాల కల్పనలో రాజీపడొద్దు


మున్సిపల్ అభివృద్ధి పనుల వివరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మున్సిపల్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పరిశీలించారు. శనివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మున్సిపల్ కమిషనర్ మహేష్‌కుమార్‌తో మున్సిపల్ పరిధిలో జరుగుతున్న రూ.15 కోట్ల విలువైన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మౌలిక సదుపాయాల కల్పన, నాణ్యతలో రాజీ పడవద్దని స్పష్టం చేశారు. రోడ్లు, డ్రెయినేజీలు వంటి నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎల్లారెడ్డి బస్టాండ్ పరిసరాల్లో శానిటేషన్ పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. దీంతోపాటు మినీ ట్యాంక్ బండ్ పనులలో జాప్యం జరగకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఏఈ వినోద్ తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



గాంధారి(ఎల్లారెడ్డి): రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మండల పరిధిలోని పేట్‌సంగెం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని సృజన ఎంపికైనట్లు శనివారం పాఠశాల పీఈటీ లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో ఈ నెల 14న నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా క్రీడాకారుల పోటీల్లో అండర్-17 లో పేట్‌సంగెం విద్యార్థిని సృజన ప్రతిభ కనబర్చి మొదటిస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈ నెల 18 నుంచి మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. సృజనను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

విద్యుత్ అధికారుల 'పొలంబాట'



గాంధారి(ఎల్లారెడ్డి): విద్యుత్ ఉద్యోగులు శనివారం పొలంబాట పట్టినట్లు ఏఈ లక్ష్మయ్య తెలిపారు. ఇందులో భాగంగా గాంధారి శివారులో వంగిన విద్యుత్ స్తంభాలను, విద్యుత్ తీగలను సరిచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ బోరు బావుల వద్ద కెపాసిటర్లు అమర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డి, లైన్‌మన్ కొండల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలి

బాన్సువాడ రూరల్: రైతులు ధాన్యం ఆరబెట్టుకుని, శుభ్రం చేసిన తర్వాత కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని దేశాయిపేట్ క్లస్టర్ ఏఈవో దత్తేశ్వరి అన్నారు. శనివారం ఆమె మండలంలోని పోచారం, రాంపూర్ తండా, ఇబ్రహీంపేట్ తదితర గ్రామాల్లో పర్యటించి రైతులకు సూచనలు చేశారు. వరిపంట పచ్చిగా ఉండగానే నూర్పిడి చేయరాదని, గింజ పక్వానికి వచ్చిన తర్వాత నూర్పిడీ చేయాలన్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబెట్టరాదన్నారు. పంట కోత పూర్తయిన తర్వాత కొయ్యలను కలియదున్నాలని సూచించారు.


ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఏఈవో దత్తేశ్వరి

సంక్షిప్తం

దీపెంతలకు డిమాండ్



మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలోని మార్కెట్‌లో దీపావళి సందడి షురువైంది. ఈనెల 21న దీపావళి పండుగ జరగనుంది. మార్కెట్‌లో దీపెంతల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. రూ. 5 నుంచి రూ.100 వరకు దీపెంతలు ధరలు ఉన్నాయి. మద్నూర్‌లో ప్రముఖ వ్యాపార, వాణిజ్య కేంద్రాలకు రంగులు పెట్టి శుభ్రం చేసుకుంటున్నారు.పండుగతో వ్యాపార వాణిజ్య కేంద్రాల నిర్వాహకులు రంగురంగుల విద్యుత్ దీపాలతో తమ వాణిజ్య సంస్థలను అలంకరించి వివిధ ఆఫర్లతో వినియోగదారులను ఆకట్టుకుంటున్నారు. లక్ష్మీపూజ కోసం బంగారు, వెండి నాణేలను అమ్మకాలు సాగుతున్నాయి. మండల కేంద్రంలో మార్వాడీలు, ఆర్యవైశ్యులు, గ్రామస్తులు ధన్‌తేరాస్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు.

22 నుంచి ఆకాశదీపోత్సవం

కామారెడ్డి అర్బన్: కార్తిక మాసం ఈనెల 22న బుధవారం ప్రారంభమవుతుందని వేదపండితులు జి.ఆంజనేయశర్మ ఒక ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా ఈమాసమంతా ఆలయాలు, ఇళ్ల ముందుర ఆకాశదీపోత్సవం నిర్వహించాలని ఆయన సూచించారు.

ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం

బోధన్: ఎడపల్లి మండలం ఠాణాకలాన్ గ్రామ శివారులో శనివారం లింగారెడ్డి అనే రైతు పొలంలో గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి, రాగి తీగలు, ఇతర పరికరాలను చోరీ చేశారు. మూడేళ్ల కాలంలో ఇదే రైతు పొలంలో ఐదుసార్లు ట్రాన్స్‌ఫార్మర్ చోరీకి గురైందని స్థానికులు తెలిపారు. రెండు రోజుల క్రితం పోలీస్, విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలను నిలువరించేందుకు ట్రాన్స్‌ఫార్మర్లకు వెల్డింగ్ చేయించే పనులు చేపట్టారు. కాని దుండగులు మాత్రం అధికారుల నిఘా నుంచి తప్పించుకుని చోరీలకు పాల్పడుతున్నారు.

రుద్రూర్ ఎంపీడీవోగా బాలగంగాధర్

రుద్రూర్: రుద్రూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాల గంగాధర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ భీమ్‌గల్ సూపరింటెండెంట్ భీమ్‌రావ్ డిప్యూటేషన్‌పై ఇన్‌చార్జి ఎంపీడీవోగా విధులు నిర్వర్తించారు. భీమ్‌రావ్ పాత స్థానానికి వెళ్లిపోగా ముప్కాల్ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న బాల గంగాధర్ రుద్రూర్‌కు వచ్చారు.

బీమా చెక్కు అందజేత

వర్ని: మండలంలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ గౌస్ ఇటీవల మృతి చెందాడు. మృతుడు గతంలోనే ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకంలో బీమా చేసుకున్నాడు. దీంతో మృతుడి భార్యకు శనివారం బీమా చెక్కును ఎస్‌బీఐ మేనేజర్ కిషోర్ అందజేశారు.